No. of Printed Pages : **6**

# 7952

*Register Number* | | | | | | | |

# Language — Part I — TELUGU — Paper I

(Poetry, Prose and Textual Grammar)

Time Allowed : 2½ Hours ] [ Maximum Marks : 100

**గమనిక :** (1) ప్రశ్న పత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు వెంటనే మీ గది విచారకునికి తెలియజేయుము.

(2) రాయడానికి మరియు అండర్‌లైన్ చేయడానికి **నీలం** లేదా **నలుపు** రంగు సిరా మాత్రమే ఉపయోగించండి.

**I.** ఈ క్రింది వానికి సమాధానములనిమ్ము : **10x1=10**

As per the given instructions answer the following :

**1.** పన్నగము – అర్థమును వ్రాయుము.

**2.** ప్రాణేశుడు – విడదీసి వ్రాయుము.

**3.** పరమేశుడు – సంధి పేరు వ్రాయుము.

**4.** భూత +_____ = భూతాధిపతి – సంధి కూర్చుము.

**5.** ఏడు మాటలు – సమాసము పేరు వ్రాయుము.

**6.** మహాత్ముల మైత్రి – విగ్రహ వాక్యమును వ్రాయుము.

**7.** విద్దె – ప్రకృతిని వ్రాయుము.

**8.** హృదయము – వికృతిని వ్రాయుము.

**9.** కరం – పర్యాయ పదమును వ్రాయుము.

**10.** జాతి – నానార్థాలు వ్రాయుము.

[ Turn over

**II.** ఈ క్రింది ప్రశ్నలకు **సరియైన** సమాధానములను గుర్తించి వ్రాయుము : **10x1=10**

Choose and write the **correct** answers for the following questions :

**11.** శ్రీకృష్ణదేవరాయలు రచించిన గ్రంథం :

(అ) కంబరామాయణం (ఆ) ఆముక్తమాల్యద (ఇ) హరవిలాసం

**12.** చోళుల రాజధాని :

(అ) మదురై (ఆ) కావేరి పూం పట్టణము (ఇ) ఉడయూరు

**13.** జర్నలిస్టుగా భారతి జీవిత విధానం ఏ సంవత్సరం మొదలైంది ?

(అ) 1910 (ఆ) 1906 (ఇ) 1904

**14.** జానపద పాటలకి పుట్టుక స్థానం :

(అ) రాష్ట్రం (ఆ) లోకము (ఇ) దేశం

**15.** తమిళంలో సామెతను ఏమందురు ?

(అ) జాతీయం (ఆ) పళమొళి (ఇ) కుఱళ్

**16.** బ్రౌన్ ఎక్కడ జన్మించాడు ?

(అ) కలకత్తా (ఆ) డిల్లీ (ఇ) ముంబై

**17.** అణగారిన, వెనుకబడిన ప్రజలపై ఎవరు సానుభూతి చూపినది :

(అ) పెరియార్ (ఆ) భారతి (ఇ) భారతిదాసన్

**18.** పెరియార్‌కు నచ్చిన దేశం :

(అ) రష్యా (ఆ) అమెరికా (ఇ) జర్మనీ

**19.** తెలుగు సుందరమైన భాష అని చెప్పిన కవి :

(అ) సి.పి. బ్రౌన్ (ఆ) భారతియార్ (ఇ) త్యాగరాజు

**20.** గురజాడ అంటే :

(అ) దేశాభివృద్ధి (ఆ) భక్తి (ఇ) దేశభక్తి

**III.** ఈ క్రింది పద్యపాదములందలి ఖాళీలను పూరింపుము.

Fill in the missing poetic lines.

**21.** అంగనఁ ______________________ **1x4=4**

________________ వంచును, నాచే

నుంగర ______________________

పుంగవుఁ __________ భూమిజ కిచ్చెన్.

**22.** ఈ క్రింది పద్యమును పాదభంగము లేకుండా వ్రాయుము : **1x6=6**

మకర ముఖాంత రస్థమగు ............................................... దెల్ప నసాధ్యమేరికిన్.

**IV.** ఈ క్రింది ఖాళీలను పూరింపుము : **5x1=5**

Fill in the blanks :

**23.** _________ గంగను భూమిపైకి లేవడానికి ఘోర తపస్సు చేసెను.

**24.** హనుమత్సందేశంను రచించిన కవి _________.

**25.** త్యాగరాజు మాతామహుడు _________.

**26.** లోకంలో విద్యకు సమానమైన _________ లేదు.

**27.** సుభద్ర ఆమె వదినలు _________ ప్రశంసింపబడిన పాత్రలుకారు. సగటు స్త్రీలు.

**V.** ఈ క్రింది వానిని జతపరచుము : **5x1=5**

Match the following :

**28.** తెనాలి రామలింగడు – మానవతావాది

**29.** పెరియార్ – త్రిశంకు స్వర్గం

**30.** రెంటికి చెడ్డ రేవడి – వికటకవి

**31.** ఉత్తమ కవిత – ఎర్రన

**32.** సతీ సావిత్రి – గోదావరి నడక

**VI.** ఈ క్రింది వానిలో **ఏవేని ఐదు** ప్రశ్నలకు **మూడు** పంక్తులలో సమాధానములు వ్రాయుము : **5x2=10**

Answer **any five** of the following not exceeding **3** lines for each question :

**33.** సావిత్రి యమునికి ఎలా చుట్టమయింది ?

**34.** హనుమంతుని మాటలు వినగానే సీత భయంతో ఏ విధంగా స్పందించింది ?

**35.** పాలు, నీళ్ళ స్నేహం ఎలాంటిది ?

**36.** కర్షక వీరులు ఎలాంటివారు ?

**37.** "వ్యర్థ యత్నములు" పాఠంలో ప్రయోక్త ముద్దు తల్లికి ఏమేమి నేర్పాడు ?

**38.** శ్రీశ్రీ చెప్పిన వృత్తులు, వాటి చిహ్నాలేవి ?

**39.** కిన్నెర సాని ఏ విధంగా ప్రవహించింది ?

**VII.** ఈ క్రింది వానిలో **ఏవేని ఐదు** ప్రశ్నలకు **మూడు** పంక్తులలో సమాధానములు వ్రాయుము : **5x2=10**

Answer **any five** of the following not exceeding **3** lines for each question :

**40.** సి.పి. బ్రౌన్‌కు ఏయే భాషలు వచ్చును ?

**41.** ఏవేని రెండు సామెతలను తెల్పుము.

**42.** గురజాడ ఇతర రచనలను రాయండి.

**43.** భారతి తల్లిదండ్రుల పేర్లను తెల్పుము.

**44.** జాతీయాలంటే ఏమిటి ?

**45.** తెలుగు వాగ్గేయ కారకుడెవరు ?

**46.** తెలుగు పుణ్యక్షేత్రాలు తమిళంలో ఏ విధంగా ప్రస్తావించబడ్డాయి ?

**VIII.** ఈ క్రింది వానిలో **మూడింటికి ఆరు** పంక్తులలో సమాధానములు వ్రాయుము. **3x4=12**

Answer **any three** of the following not exceeding **6** lines for each question.

**47.** చరిత్రలో హిరోషిమా, నాగసాకి నగరాల ప్రత్యేకత ఏమిటి ?

**48.** బెజ్జమహాదేవి బాల్యోపచారాలు పేర్కొండి.

**49.** విద్య గొప్పతనం గురించి రాయండి.

**50.** 'సతీ సావిత్రి' పాఠ్యభాగ కవి కాలాదులను వ్రాయుము.

**51.** కిన్నెర ఎన్ని రకాలుగా దు:ఖించింది ?

IX. ఈ క్రింది వానిలో **మూడింటికి ఆరు** పంక్తులలో సమాధానములు వ్రాయుము. 3x4=12

Answer **any three** of the following not exceeding **6** lines for each question.

52. 'ఉరయూరు' కు సంబంధించిన కథ ఏమిటి ?

53. కృష్ణుడు చెల్లెల్ని ఓదార్చిన విధానం వర్ణించండి.

54. బ్రౌన్ తెలుగు ఎలా నేర్చుకున్నాడు ?

55. భారతి సాహిత్య వైవిధ్యం ఎటువంటిది ?

56. ప్రకృతికి సంబంధించిన జాతీయాలను రాయండి.

X. ఈ క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులిమ్ము : 2x8=16

Answer the following not exceeding **15** lines.

57. సతీసావిత్రి పాఠ్యభాగ సారాంశము.

**లేదా**

కిన్నెరసాని పాఠ్యభాగ సారాంశము.

58. తెలుగు – తమిళ సాహిత్య సంబంధాలు వివరించుము.

**లేదా**

పెరియార్ స్త్రీల కోసం ప్రవేశపెట్టిన తీర్మానాలు.

- o O o -